ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

| బుధవారం | 05 జూన్, 2024 | పేజీలు : 04 |
|---|---|---|

## అణచివేత, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటం




వార్త మెయిన్‌లో...

# కాంగ్రెస్ కంచుకోటగా మలుచుకుంటాం



### ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం
### మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాబోయే కాలంలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గాన్ని గెలుచుకుని కాంగ్రెస్ కంచుకోటగా మలుచుకుంటామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తలకిందులు చేస్తూ ఇండియా కూటమి అధికంగా సీట్లు గెలుచుకోవడం సంతోషకరమన్నారు. ఇండియా కూటమికి ఓట్లు వేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగంపై ప్రజలకు ఉన్న ప్రేమ స్పష్టమవుతుందన్నారు. మొదటిసారి పార్లమెంటు సభ్యునిగా పోటీ చేసిన రాజేందర్‌రావు 3.54 లక్షల ఓట్లు రావడం పట్ల రేవంత్ రెడ్డి నాయకత్వానికి ప్రశంసలాంటిదన్నారు. రాహుల్ గాంధీ సభకు కరీంనగర్‌లో అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ వర్షం కారణంగా సభ నిర్వహించలేకపోయామని, ఆ సభ నిర్వహించి ఉంటే మెరుగైన ఫలితాలు వచ్చేవన్నారు. ఇప్పటికైనా మతపరమైన విద్వేషాలకు కరీంనగర్‌ను కేంద్రాన్ని చేయకుండా ప్రజా సమస్యల పట్ల దృష్టి కేంద్రీకరించాలని బండి సంజయ్‌ను కోరారు. గతంలో ఇద్దరు మంత్రులు, నలుగురు ఎమ్మెల్యేలు ఉన్న బిఆర్‌ఎస్ నేడు ఒక సీటు గెలవకపోవడం పట్ల ఏ మొఖం పెట్టుకుని ప్రజల వద్దకు వస్తుందని ప్రశ్నించారు. భారీ ఎజెండాతో రాబోయే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావు గెలుపు కోసం కార్యకర్తలందరూ కష్టపడ్డామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు స్థానాల కంటే ది బెస్ట్ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఓటు అభివృద్ధి కోసం వేయాలి తప్ప సెంటిమెంట్ రాజకీయాలకు వినియోగించరాదని బిజెపికి ఓటు వేసిన ప్రజలకు ఒకసారి పునరాలోచించుకోవాలని కోరారు. నేటితో ఈ నియోజకవర్గానికి స్థానికేతరుడైన వినోద్ కుమార్ పీడ పోయిందన్నారు. సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నాయకులు పురుమల్ల శ్రీనివాస్, ప్రణవ్ బాబు, ఆరెపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, బానోతు శ్రావణ్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, పడాల రాహుల్, అబ్దుల్ రెహ్మాన్, మల్యాల సుజిత్ కుమార్, కెడం లింగమూర్తి తదితరులున్నారు.

# పెద్దపల్లి గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

### ‘ప్రజాపక్షం’దే పర్‌ఫెక్ట్ రిపోర్ట్...
### గడ్డం వంశీ గెలుపుపై ముందే వరుస కథనాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుపై ప్రజాపక్షం పత్రిక ఇచ్చిన రిపోర్ట్ పర్‌ఫెక్ట్‌గా నిలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్‌లో ఆయా పార్టీల అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేసి ప్రచారం మొదలు పెట్టిన క్రమంలో అభ్యర్థుల ఆదరణపై ప్రజాపక్షం పత్రిక వరుస కథనాలను ప్రచురితం చేసింది. పెద్దపల్లి పార్లమెంట్‌లో ప్రధానంగా త్రిముఖ పోటీ జరుగగా ఈ ముగ్గురిలో ఎవరిని విజయం వరిస్తుందో ప్రజాపక్షం పత్రిక ముందే చెప్పింది. పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని ప్రజాపక్షం పత్రిక చెప్పిన మాటే నిజమైంది. ప్రధాన పార్టీల అభ్యర్థులైన కొప్పుల ఈశ్వర్, గడ్డం వంశీకృష్ణ, గోమాస శ్రీనివాస్‌లకు ప్రజల్లో ఉన్న ఆదరణపై గ్రౌండ్‌లెవల్ రిపోర్ట్ సేకరించిన ప్రజాపక్షం పెద్దపల్లిగడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమనే శీర్షికన కథనం ప్రచురితం చేసింది. అంతేకాకుండా తాత మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి వారసత్వాన్ని స్వీకరించిన గడ్డం వంశీ కాకా అడుగు జాడల్లో నడుస్తాడని, పేద ప్రజలకు సేవ చేస్తాడనే శీర్షికన పలు కథనాలు ప్రచురితం అయ్యాయి. అయితే మంథని నియోజకవర్గం రామగిరి మండలం సెంటనరీ కాలనీలో జేఎన్‌టీయూ కళాశాలలో మంగళవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఉత్కంఠ నెలకొంది. పోలింగ్ రోజు నుంచి నిన్నటి వరకు బీజేపీ అభ్యర్థికే గెలుపు అవకాశాలు ఉన్నాయంటూ ఎక్కువగా మౌత్ ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఓట్ల లెక్కింపు సందర్భంగా అందరి దృష్టి కాంగ్రెస్ బీజేపీపైనే పడ్డాయి. అయితే ఆది నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఆధిక్యంలోనే ముందుకు సాగారు. రౌండ్‌రౌండ్‌కు గడ్డం వంశీకృష్ణ తన ఆధిక్యత ప్రదర్శిస్తూనే ఉన్నాయి. మొదటి రౌండ్‌లో కేవలం 800పై చిలుకు మెజారిటీ ఉండగా 15వ రౌండ్ వరకు లక్షా ఇరువై వేల మెజార్టీతో దూసుకుపోయారు. బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ రెండో స్థానంలో నిలువగా బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ వెనకంజలోనే నిలిచిపోయారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి,రామగుండం, మంథని, ధర్మపురి, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ లీడ్‌లోనే కొనసాగారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో వంద నుంచి రెండు వందల మెజార్టీ కన్పించింది. ప్రచార సమయంలో గ్రామాల్లో పర్యటించిన ప్రజాపక్షం ప్రతినిధులు అభ్యర్థుల ఆదరణపై సేకరించిన రిపోర్ట్‌ల ఆధారంగా ప్రచురితం చేసిన కథనాల ప్రకారమే పెద్దపల్లి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడంతో పాటు కాకా మనుమడు గడ్డం వంశీకృష్ణ బారీ మెజార్టీతో విజయం సాధించారు. ముందుగానే గడ్డం వంశీకృష్ణ గెలుపుపై కథనాలు ప్రచురితం చేసిన ప్రజాపక్షం పత్రికకు కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్‌లో బండి సంజయ్ హవా

### 2.25 లక్షల పైచిలుకు ఓట్లతో విజయకేతనం
### సంబరాల్లో మునిగితేలిన కార్యకర్తలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ మరోసారి ప్రభంజనం సృష్టించారు. బిజెపి గెలిచిన 8 స్థానాల్లో అత్యదిక ఓట్ల శాతాన్ని సాధించి టాప్‌గేర్‌లో నిలిచారు. మొత్తం 13 లక్షల 3 వేలకు పైగా ఓట్లు పోలవగా అందులో 45 శాతం ఓట్లు సాధించడం గమనార్హం. తెలంగాణలో గెలిచిన బిజెపి అభ్యర్థులందరి కంటే ఎక్కువ శాతం ఓట్లు సాధించడం విశేషం. మరోవైపు కరీంనగర్ పార్లమెంటు చరిత్రలో కనీ వినీ ఎరగని రీతిలో అత్యధిక మెజార్టీ సాధించారు. 2006 ఉప ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌కు 2 లక్షల ఒక వేయి 581 ఓట్లు రాగా 2014లో వినోద్ కుమార్‌కు 2 లక్షల 5 వేల 7 ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకు ఇవే అత్యధిక ఓట్లు, తాజా ఫలితాలతో బండి సంజయ్ ఆ రికార్డులను బద్దలు కొట్టి కరీంనగర్ చరిత్రలో మరో కొత్త రికార్డు నెలకొల్పారు. ఏకంగా 2 లక్షల 25 వేల 209 ఓట్లు సాధించి కరీంనగర్ ఆల్ టైం రికార్డును కైవసం చేసుకున్నారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్‌కు 89 వేల 508 ఓట్ల మెజార్టీ కట్టబెట్టిన ప్రజలు ఈ సారి అనూహ్యంగా అంతకు మూడు రెట్లు కట్టబెట్టి తమ అభిమానాన్ని చాటుకోవడం విశేషం, కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో మొత్తం 17 లక్షల 97 వేల 150 మంది ఓటర్లుండగా 13 లక్షల 3 వేల 690 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ సహా తొలి రౌండ్ నుంచే బండి సంజయ్ ఆదిక్యత కనబర్చారు. మొత్తం 24 రౌండ్లకు గాను 22 రౌండ్లలో స్పష్టమైన ఆదిక్యత కనబరుస్తూ వచ్చారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో తొలుత వెనుకబడినప్పటికీ క్రమేపీ మెజార్టీ సాధిస్తూ వచ్చారు. అంతిమంగా 2 లక్షల 25 వేల 209 ఓట్లు సాధించి అఖండ విజయాన్ని అందుకున్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ అభ్యర్థుల విషయానికొస్తే బండి సంజయ్ తన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ అభ్యర్థులు రెండో స్థానం కోసం పోటీపడాల్సిందేనంటూ పదే పదే చెప్పుకొచ్చారు. ఆయన చెప్పినట్లుగా ఈ రెండు పార్టీల అభ్యర్థులు తొలి నుంచి చివరిదాకా రెండో స్థానం కోసమే నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడడం విశేషం. చివరిదాకా రెండు పార్టీలు పోటీ పడినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ 27.41 శాతం ఓట్లు (359907 ఓట్లు) సాధించి రెండో స్థానంలో నిలిచారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి మాజీ ఎంపి వినోద్ 21.49 శాతం ఓట్లతోనే (282163) సరిపెట్టుకోవడం విశేషం. ఎన్నికల ఫలితాలు వెలువడగానే బిజెపి కార్యకర్తలు, బండి సంజయ్



అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఓవైపు వర్షపు చినుకులతో బండి సంజయ్‌ను ఆశీర్వదిస్తున్న సమయంలో వేలాది మంది కార్యకర్తలు కరీంనగర్ వీధుల్లోకి తరలివచ్చి సంబరాలు చేసుకున్నారు. ఎస్సారార్ కాలేజీ వద్దకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. కొందరు కార్యకర్తలు బండి సంజయ్‌ను భుజాలపైకి ఎత్తుకుని చిందులు వేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యకర్తల ఆనందోత్సవాలు, భారీగా తరలివచ్చిన సంజయ్ అభిమానులతో కరీంనగర్, జగిత్యాల రోడ్డు కిక్కిరిసిపోయింది.

# హుజురాబాద్‌లో కాంగ్రెస్‌కు మెజార్టీ

అన్ని తానై నడిపించిన వొడితెల ప్రణవ్.



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** మంగళవారం వెలువడినటువంటి లోక్ సభ ఫలితాల్లో ఆశించిన ఫలితం రాకపోయినా బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను తిప్పి కొట్టి గట్టి పోటీ ఇచ్చామని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నుండి అద్భుతమైన మెజార్టీ ప్రజలు ఇచ్చారని దీనికి నియోజకవర్గ ప్రజలందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. హుజురాబాద్‌లో స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉన్నా కూడా బిఆర్ఎస్ పార్టీ కంటే ఎక్కువగా ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేసినందుకు, పార్టీపై, నాపై ఎల్లప్పుడు ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటూ, ఎంపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ సైనికులకు అభినందనలు తెలియజేస్తూ , రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోయే ఏ పథకాన్ని అయినా హుజురాబాద్ గడపగడపకు అందిస్తానని తెలిపారు. మరొకసారి హుజురాబాద్ నుండి మంచి మెజార్టీ ఇచ్చినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారుతెలియజేశారు.

## కొత్త ఎంపికి అభినందనలు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** ఉమ్మడి అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులుగా కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల పై ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి, కొత్త ఎంపి గేడం నాగేష్ ని గెలుపొందిన అనంతరం ఆయనను జిల్లాల నాయకులు, కార్యకర్తలు సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కొమురం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## చింతలమానేపల్లి ఎంపిపి, జడ్పిటిసి ఇలాకాలో బిజెపి హవా

**ప్రజాపక్షం /చింతలమానేపల్లి :** చింతలమానేపల్లి మండలంలోని బాలాజీ, అనుకోడ గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన ఎంపిపి, జడ్పిటిసి ఇలాకాలో బిజెపి హవా కొనసాగింది. 128 ఓట్ల మెజారిటీతో బిజెపి ఎంపి అభ్యర్థి గెడం నగేష్‌కి గ్రామస్తులు ఓట్లు వేశారు. 196వ పోలింగ్ బూత్‌లో బిజెపి పార్టీకి 198 ఓట్లు, బిఆర్ఎస్ పార్టీకి 144, కాంగ్రెస్ పార్టీకి 200 ఓట్లు రాగా, 197వ బూత్ నుండి బిజెపి పార్టీకి 311, బిఆర్ఎస్‌కి 93, కాంగ్రెస్ పార్టీకి 181 ఓట్లు వచ్చాయి. మొత్తంగా చూసుకుంటే బిజెపి పార్టీకి 59 ఓట్లు రాగా బిఆర్ఎస్, బిజెపి పార్టీ 128 ఓట్ల ఆధిక్యం సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఎంపిపి, జడ్పిటిసి ఉన్న గ్రామంలో బిజెపి ఆధిక్యత కనపరచడంతో మండలంలోని బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు.

## జనవిజ్ఞాన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఉట్నూర్ లోనీ కెబి కాంప్లెక్స్ లో గల వికాసం ప్రత్యేక పాఠశాల నందు సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు విద్యార్థులకు భ్రమలువాస్తవాలు,పేపర్ క్యాప్స్,మంటలు మింగడం ఎలా,కూల్ డ్రింక్స్ తయారి నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి నూతల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్స్ మానీ,సహజ ఆహార పదార్థలైన ఇంట్లో వండిన వేడి ఆహారం భూజించడం,పాలు,గుడ్లు,మాంసం,పండ్లు తినడం వల్ల భవిష్యత్తులో ఎంలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉంటూ చక్కటి విద్యను కొనసాగించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఈ సందర్భంగా జెవివి సైన్స్ మెగ్నీషియన్ మెస్రం రాజు మ్యాజిక్ చేసి చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉట్నూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆత్రం బాదు,స్కూల్ ప్రధానోపధ్యాయులు జాదవ్ వికాస్, బలరాం, సరళ, సంధ్య, శ్వేత, పవిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని సమస్యలు పరిష్కరిస్తాం

**ప్రజాపక్షం/కడెం :** ఆదివాసి గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తామని నిర్మల్ జల్లా డిఆర్‌డిఎ పిడి విజయలక్ష్మి అన్నారు.మంగళవారం కడెం మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన రాంపూర్,మైసంపేట్ పునరావాస కాలనీలో ఉన్న ప్రజలతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆదివాసి,గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పెద్దపల్లి కోటలో కాకా వారసుడి గెలుపు



**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా యువ నాయకులు గడ్డం వంశీకృష్ణ ఎన్నిక కావడం పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గట్టు గంగారాం, గాదె ప్రభాకర్, బుర్ర రమేష్, కనుకయ్య, చల్ల తిరుపతి, గడ్డం నారాయణ, దమ్మ లక్ష్మణ్ తదితరులు హర్షం ప్రకటించారు. పెద్దపల్లి స్థానం నుండి కాకా వెంకటస్వామి, ఆయన కుమారుడు ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, ఇప్పుడు మనవడు వంశీకృష్ణలు మూడు తరాల వ్యక్తులు ఎంపిలుగా గెలవడం పెద్దపల్లి గడ్డం వంశానికి కంచుకోటగా నిలిచిపోయిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి జగిత్యాలలో మాట్లాడుతూ కాకా వారసుడిగా ఎన్నికల్లో పోటీ చేసిన మొదటిసారి భారీ విజయాన్ని వంశీకృష్ణ సొంతం చేసుకోవడం పట్ల కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండు వేసవిలో ఎంపి అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించడం మూలంగా వంశీకృష్ణకు భారీ మెజార్టీ వచ్చిందని అన్నారు. వంశీకృష్ణ గెలుపుతో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని దీంతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కిషన్ రెడ్డి ఆశా భావం వ్యక్తం చేశారు.

## దేశవ్యాప్త ఖ్యాతికి తెలుగు మహిళ




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రతిష్టాత్మకమైన మిస్సెస్ వరల్డ్ అందాల పోటీల్లో అద్భుతంగా రానించి మిస్సెస్ వరల్డ్ పీస్ కికిటాన్ని కైవసం చేసుకున్న నిర్మల్ జిల్లాకు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రిక అవినాష్ గ్లామర్ గుర్ గావ్ ద్వారా నిర్వహించిన మిస్సెస్ వరల్డ్ ఇంటర్నేషనల్ 2024 పోటీల్లో సుమారు దేశవ్యాపంగా పెనల్స్ కు చేరుకున్న 140 పోటీదారులతో అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చి మిస్సెస్ ఇంటలెక్చువల్ సబ్ టైటిల్, మిస్సెస్ వరల్డ్ పీస్ కిరీటాన్ని అందుకున్నారు.వృత్తిని కుటుంబ బాధ్యతల్ని విజయవంతంగా నిర్వహిస్తూ తన చిరకాల కోరికైనా అందిల పోటీల్లో పాల్గోని జాతీయ స్థాయికి వెళ్లి ప్రతిభ కనబరించినందుకు కుటుంబ సభ్యులు,బందు మిత్రులు,శ్రేయోభిలాషులు అంతులేని ఆనందాన్ని వ్యక్తం చేశారు.తన ఈ విజయానికి అనునిత్య ప్రోత్సహించి ధైర్యాన్నిచ్చిన తన భర్త,అత్తగారు,స్నేహితులు,శ్రేయోభిలాషులు,తన సోషల్ మీడియా ఫాలోవర్స్‌కి,డాక్టర్ చంద్రిక ఈ అవార్డును అంకితం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.తన గురువు మెంటర్ గ్లామర్ గుర్గావ్ డైరెక్టర్ అయిన శ్రీమతి బార్ఖ నాంగీయా గారికి ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆయిల్‌పామ్ మొక్కలపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/లోకేశ్వరంవ :** మండల కేంద్రంలోని ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏరియా మేనేజర బి.ప్రణీత్ కుమార్ వివరిస్తూ నాగర్ కర్నూలు జిల్లాలో కోతకు వచ్చిన గెలలని ప్రియుని ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మండల వారీగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తుందని వివరించారు.ఒక్కటన్నుధర 14,229/ రూపీయలతో కొనుగోలు చేశామని వివరించారు.కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు.ప్రభుత్వం నుంచి వచ్చే 4200 మెయింటెనెన్స్ డబ్బులు కూడా ఎలక్షన్ కోడ్ తర్వాత రైతు ఖాతాలో త్వరలోనే జమ చేయడం జరుగుతుందని వివరించారు.ఈ సంవత్సరం ఆయిల్ పామ్ సాగు చేయాలనుకుంటున్నా రైతులకు 10వేల ఎకరాలకు బీరవెల్లి నర్సరీలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయని సూచించారు.క్లస్టర్ అధికారి సురేష్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు ధన్యావాదములు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆదిలాబాద్ పార్లమెంట్ లో బీజేపీకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని బి.జె.ఎల్.పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ మూడో సారి ప్రధానిని చేయాలన్న ఆకాంక్షతో బీజేపీని ఆశీర్వాదించినందుకు కృతజ్ఞతలు నిర్మల్ జిల్లాలో అత్యధికంగా నిర్మల్ నియోజకవర్గంలో 46వేలు,ముధోల్ నియోజకర్గంలో 37వేలు,ఖానాపూర్ నియోజకవర్గంలో 13వేల ఓట్ల మెజారిటీ అందించిన నిర్మల్ జిల్లా ప్రజలందరికీ ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

## ఖానాపూర్ నియోజకవర్గంలో బిజెపికి అధిక్యం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** తెలంగాణ రాష్ట్రంఓ లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి హోరా హోరి పోరులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెడం నగేష్ కు భారీ ఆధిక్యత రాగా,నిర్మల్ జల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో మొత్తం 13,295 ఓట్ల ఆదిక్యం బిజెపి ప్రదర్శించింది.దీంతో అభ్యర్థికి భారీ లీడ దక్కిందని పలువురు భావిస్తున్నారు.కేవలం ఖానాపూర్ పట్టణంలోని 17 బూతులకు గాను మొత్తం 6166 ఓట్ల ఆదిక్యత లభించినట్లు,లెఖ్ఖలు తేలగా కాంగ్రెస్‌కు 4607,బీఆర్ఎస్ కు 531,ఓట్లు వచ్చనట్లు అధికారులు అంటున్నారు.దీంతో ఖానాపూర్ భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు.

## పిఆర్ఆర్‌ను కలిసిన గడ్డం వివేక్



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** పెద్దపల్లి పార్లమెంటు నియోకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన కుమారుడు గడ్డం వంశీకృష్ణ గెలుపొందడానికి తన వంతు కృషి చేసిన మంచిర్యాల శాసనభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేకానంద అభినందించారు. మంచిర్యాలలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన గడ్డం వివేకానంద ఓటింగ్ కౌంటిగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తన కుమారుడిని మంచిర్యాల జిల్లా ప్రజలు ఆదరించి గెలుపొందడానికి ఓటు వేయడానికి కారణమైన మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేంసాగర్‌రావు పాత్ర కీలకంగా ఉందని ఈ సందర్భంగా వివేకానంద అభినందించారు. మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాలతో పాటు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి వంశీకృష్ణ తన వంతు బాధ్యతగా ప్రజల తీర్పును గౌరవిస్తు అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తాడని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## వంశీ గెలుపుతో సంబురాలు, పూజలు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** పెద్దపల్లి పార్లమెంటు బరిలో నిలిచి లక్షా 30 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన గడ్డం వంశీకృష్ణ గెలుపు సంధర్భంగా మంచిర్యాల పట్టణంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యుడు కొండా చంద్రశేఖర్, కౌన్సిలర్ కొండ పద్మ ఆధ్వర్యంలో నాయకులు పూజలు నిర్వహించారు. ఈ ఆలయం నుండి పెద్దపల్లి ఎంపి అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణతో కలిసి నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహించి ఆయనకు అభినందనలు తెలుపుగా ఈ రోజు వంశీకృష్ణ గెలుపొందడంతో ఇదే ఆలయంలో వారు మళ్ళీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దపల్లి ఎంపి గా గెలుపొందిన వంశీకృష్ణ మంచిర్యాల నియోజకవర్గంలో కేంద్రం ద్వారా వచ్చే నిధుల ద్వారా అవసరమైన అభివృద్ధి పై దృష్టి సారించాలని కోరారు.

## ఓట్ల లెక్కింపు.. బస్టాండ్‌లో టివి ఏర్పాటు



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పార్లమెంట్ పరిధిలో ఓట్ల లెక్కింపు పక్రియ మంగళవారం ప్రారంభమైన నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లా ఆర్‌టిసి బస్టాండ్ లో ప్రయాణికులు ఎన్నికల ఫలితాలను తెలుసుకోవడానికి అధికారులు టివి ఏర్పాటు చేశారు. బస్ లో ప్రయాణించేందుకు వచ్చిన ప్రయాణికులు ఆసక్తిగా ఓట్ల లెక్కింపును వీక్షించారు.

## రైతుకు విషాదాన్ని మిగిల్చిన గాలి వాన

**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండలంలో మంగళవారం మధ్యాహ్నం భారీ ఈదురు గాలలతో కురిసిన వర్షం ఒక రైతుకు విషాదాన్ని మిగిల్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కొలకాని రాజయ్య అనే రైతు తన ఎద్దు, గేదె లను చెట్టు కింద కట్టివేశాడు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం వీసిన భారీ గాలులకు చెట్టు విరిగి మీద పడడంతో దాదాపు 75 వేల రూపాయల విలువ గల ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినది. అలాగే కొమ్మ విరిగిపడడంతో దాదాపు 50 వేల రూపాయల విలువ గల బర్రె నడుము విరిగిపోయింది. దీంతో రైతు కన్నీరు మున్నీరవుతున్నాడు. సదరు రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముగిసిన సిపిఎల్ సీజన్-1

**ప్రజాపక్షం/చందుర్తి:** చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చందుర్తి ప్రీమియర్ లీగ్ సీజన్1 సోమవారం విజయవంతంగా ముగిసింది. క్రికెట్ క్లబ్ చందుర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇట్టి టోర్నమెంట్లో మొత్తం ఐదు టీములు పాల్గొనగా ఒక్కొక్కటి నాలుగు చొప్పున ఆడారు. ఫైనల్స్ లో సోమవారం యాకూబ్ టీం, చింటూ టీం తలపడగా టోర్నీ ప్రథమ విజేతగా యాకూబ్ టీం బహుమతితో పాటు రూపాయలు 10116, రెండవ విజేతగా చింటూ టీం బహుమతితో పాటు రూపాయలు5116 పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు చేతుల మీదుగా అందుకున్నారు. యువత సెల్ ఫోన్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటూ వేసవి సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసిన క్రికెట్ క్లబ్ వారిని పలువురు అభినందించారు.

## ఉపాధి కూలీపై తేనేటీగల దాడి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేస్తున్న కూలీలపై ఒక్కసారిగా తేనేటీగలు దాడి చేయడంతో కూలీలు బెంబేలెత్తిపోయారు. మంగళవారం గ్రామానికి ఆనుకుని ఉన్న కోపి అడవి ప్రాంతంలో పని చేస్తున్న క్రమంలో చెట్టుపై ఉన్న తేనేటీగలు కూలీలపై దాడి చేయడంతో సుమారు 90 మంది కూలీలు పరుగులు తీశారు. తేనేటీగల దాడిలో చందనగిరి లత , సిర్రం వెంకటి, మోరపు జలపతి, గంగారాజంలపై అధికంగా దాడి చేశాయి. కాగా తేనేటీగలు దాడి చేసిన ప్రదేశాన్ని పంచాయతీ కార్యదర్శి భూమేష్ ఈజిఎస్ సిబ్బందితో కలిసిపరిశీలించి బాధితులను పరామర్శించారు.

## ట్యాంకర్ ఢీకొని యువకుడు మృతి

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** పెట్రోల్ ట్యాంకర్ ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామానికి చెందిన సాయికృష్ణ తన మోటార్ సైకిల్ మీద అత్తగారిల్లు అయిన గొల్లపల్లికి వచ్చే క్రమంలో మండల కేంద్రంలోకి రాగానే కారును ఓవర్ చేయబోయి ఎదురుగా వస్తున్న పెట్రోల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలై అధిక రక్తస్రావం జరిగి అక్కడిక్కడే మృతిచెందాడు. ప్రమాదం జరిగిన ఘటనను చూసిన స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప, రాస్తా రొకోల పేరుతో రోడ్ల మీదకు వచ్చి ప్రజా రవాణాకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడారు. సోమవారం రోజున గంభీరవుపేట్ మండలం గోరంటల గ్రామానికి చెందిన గొల్లపల్లి ఎల్లయ్య అనే వ్యక్తి రోడ్ ప్రమాదంలో చనిపోగా ఎల్లయ్యకి సంబంధించిన బంధువులు రోడ్ ప్రమాదం చేసిన వ్యక్తి నుండి నష్ట పరిహారం పోలీసులు ఇప్పించాలని గోరంటాల బస్టాండ్ వద్ద రోడ్డుపై కూర్చుని ప్రజ రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ పోలీసు వారు చెప్పిన వినకుండా ఇబ్బందులు గురిచేసినా కుమిరిశెట్టి మహేందర్, మెండే సుమన్, అలివేలి మురళి, శనిగరపు ముత్తయ్య, అలి వెలి లక్ష్మయ్య, దండవేని మురళి అనే ఆరుగురు వ్యక్తులు పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండా కి చెందిన మమత అనే మహిళ ఆత్మహత్యా చేసుకొని చనిపోగా మమత కి సంబంధించిన కుటుంబ సభ్యులు మమత మరణానికి గోలియనాయక్ తండా కి చెందిన సతీష్ కారణం అని పోలీస్ వారికి పిర్యాదు చేయకుండా సతీష్ ఇంటి పై దాడి చేసిన పది మంది పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ముందు వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండాలో చనిపోయిన మమతకు న్యాయం జరగాలని పోలీసులకు పిటిషన్ ఇవ్వమంటే ఇవ్వకుండా రోడ్ పై కూర్చుని ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ పోలీసు వారు చెప్పిన వినకుండా ఇబ్బందులు గురిచేసినా 05 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో వివిధ సందర్భాల్లో చనిపోయిన వారికి సంబంధించిన బంధువులు ఏమైనా నష్టపరిహారం పోలీసులు ఇప్పించాలని రోడ్ల పై కూర్చుని ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ ప్రజ రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ పోలీసు వారు చెప్పిన వినకుండా ఇబ్బందులు గురిచేసినా వారిపై జిల్లాలో ఇప్పటి వరకు వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో 09 కేసులలో 52 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పిర్యాదు చేయాలని, అట్టి సమస్యపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చట్టాన్ని తమ చేతులోనికి తీసుకుని రోడ్ల మీదకు వచ్చి సామాన్య ప్రజానీకానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠిన వ్యవహరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

# రికార్డు బద్దలు కొట్టిన సంజయ్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపికి మళ్ళీ బండి సంజయ్ కు పట్టం కట్టారని కమలం పువ్వు రికార్డు బద్దలు కొట్టిందని బండిసంజయ్ అత్యధిక మెజారిటితో లక్ష వేయి ఐదువందల ఎనభై ఒకటి ఓట్లు గెలిచారని, బీజేపి అభివృద్ధి పథకాలు గెలుపించారని ఎల్లారెడ్డిపేట మండల బీజేపి మండలక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి అన్నారు.ఇది ప్రజావిజయం అని తెలిపారు.మంగళవారం రోజున పాత బస్లాండ్ వద్ద బీజేపి శ్రేణులు పటాకులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు.మోది గెలుపు ప్రపంచంలో దేశ చరిత్రలో మళ్ళీ ప్రధాని కానున్నారని పేర్కొన్నారు.తెలంగాణ లోక్‌సభ ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీకి ఒక్కసీటు కూడా రాకపోవడం పట్ల బీఆర్ఎస్ పతనానికి నిదర్శనమన్నారు. గెలుపు సంబురాల అనంతరం స్వీట్లు పంచుకున్నారు.కార్యక్రమంలో సత్యంరెడ్డి, దాసరిగణేష్ కార్యకర్తలు భారతీయ జనతాపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న దర్శనానికి పవన్‌కళ్యాణ్?

### జన సేన విజయంలో కొండగట్టు సెంటిమెంట్..!

**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టుకు త్వరలో రానున్నట్లు సమాచారం. కొండగట్టు ఆలయాన్ని సెంటిమెంట్‌గా భావిస్తూ వస్తున్న పవన్ కళాణ్ విజయానికి కొండగట్టు సెంటిమెంట్ ప్రధాన కారణంగా భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఎపి ఎన్నికల కోసం ముందుగా ఎన్నికల ప్రచారానికి వారాహి ప్రచార రథానికి కొండగట్టులో పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు చేసి వాహానాన్ని ప్రారంభించారు. వారాహి వాహనంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే పిఠాపురం ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా జగిత్యాలజిల్లా కొండగట్టు అంజన్నను దర్శనం చేసుకోనున్నట్లు సమాచారం. ఏపిలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిదప లేదా ముందుగా పవన్ పర్యటన ఉంటుందో తెలియాల్సి ఉంది.

# అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం



### ఆరోగ్య మందిర్‌ను విజిట్ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

**ప్రజాపక్షం /జగిత్యాల జిల్లా ప్రతినిధి :** జగిత్యాల జిల్లాలోని తిప్పన్నపేట ఆరోగ్య మందిర్‌ను జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న పరిస్థితుల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని శ్రీనివాస్ సూచించారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఆరోగ్య సిబ్బంది సూచించిన విధంగా ప్రజలు అంటు వ్యాధులు దరిచేరకుండా నడుచుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి కోరారు. తిప్పన్నపేట ఆరోగ్య మందిర్‌లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ఏఎన్‌ఎం, ఆశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది స్వాతి, పడాల మమత, లావణ్య, ఆశా కార్యకర్తలు రజిత, భార్గవి, నవిత, నవ్య, జమున తదితరులు ఉన్నారు.

## గొల్లపల్లి మండలంలో విజయోత్సవ సంబరాలు



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** ఎన్నికల ఫలితాలు విడుదలైన తరుణంలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 21 రౌండ్ల లెక్కింపు జరగగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ 1,31,364 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తంగా బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు 3,44,223, బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు 1,93,356 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 4,75,587 ఓట్లు సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని గొల్లపల్లి మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ బాణాసంచా పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

## అరవింద్ గెలుపుపై బిజెపి సంబరాలు...

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఇందూరు పార్లమెంట్ సభ్యునిగా రెండోసారి ధర్మపురి అరవింద్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అద్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అత్యధిక మెజార్టీని అందించి ఓట్లు వేసిన ఓటర్ మహాశయులకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లవంగ శివ, మహిళ జిల్లా నాయకురాలు లక్ష్మి జలపతి, మనోజ్, మహేష్, రాకేష్, వివిధ గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పెట్రోల్ ట్యాంకర్ ఢీ..ఒకరు మృతి

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** పెట్రోల్ ట్యాంకర్ ఢీకొని యువకుడు అక్కడిక్కడే మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామానికి చెందిన సాయికృష్ణ తన మోటార్ సైకిల్ మీద అత్తగారిల్లు అయిన గొల్లపల్లికి వచ్చే క్రమంలో మండల కేంద్రంలోకి రాగానే కారును ఓవర్ చేయబోయి ఎదురుగా వస్తున్న పెట్రోల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలై అధిక రక్తస్రావం జరిగి అక్కడిక్కడే మృతిచెందాడు. ప్రమాదం జరిగిన ఘటనను చూసిన స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణకు అభినందన పరంపర

## ఎంపి వంశీకృష్ణను సన్మానించిన కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య



**ప్రజాపక్షం/ రామగిరి :** పెద్దపల్లి కాంగ్రెస్ఎంపీగా అధిక మెజార్టీతో గెలిచిన గడ్డం వంశీకృష్ణను కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య నాగరాజ్ మంగళవారం పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపులో ప్రధాన పాత్ర వహించిన మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కి లావణ్య కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపు లో శ్రీధర్ బాబు కీలకపాత్ర వహించారని అలాగే వంశీకృష్ణకు భారీ మెజార్టీ రావడంలో ఎంతో కృషి చేశారని లావణ్య పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని స్పష్టం చేశారు. అలాగే వంశీకృష్ణ గెలుపులో పాత్ర వహించిన రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు మరియు ఎంపి వంశి క్రిష్ణ ను అధిక మెజారిటీ తొ గెలిపించిన పెద్దపల్లి జిల్లా ప్రజలకు మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఎంపీగా గెలుపొందిన గడ్డం వంశీకృష్ణకు రామగిరి లావణ్య నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు.

# వంశీకృష్ణ గెలుపుపై కాంగ్రెస్ సంబరాలు



**ప్రజాపక్షం /రామగిరి :** పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందడంపై కాంగ్రెస్ నాయకులు మంగళవారంసంబరాలు,జరుపుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గా గడ్డం వంశీకృష్ణ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పై అధిక మెజారిటీతో గెలుపొందడంతో కాంగ్రెస్ నాయకులు గడ్డం వంశీకృష్ణ పూలమాలలతో సత్కరించారు. అనంతరం జేఎన్టీయూ కళాశాల నుండి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గెలుపు విజయోత్స ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ప్రత్యేక కాన్వాయ్ లో విజయోత్స ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు,టపాకాయలు కాలుస్తూ డీజే సౌండ్స్ తో, డ్యాన్సులతో,కేరింతలతో మధ్య విజయోత్స ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తన గెలుపు లో కీలక పాత్ర వహించిన మంత్రి దుద్దిల్ల బాబుకు, ఎమ్మెల్యేలు మక్కాన్సింగ్ టాగూర్, విజయ రమణారావు, అడ్లూరి లక్ష్మణ్, దుదిల్ల శీను బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అలాగే తన గెలుపు కోసం ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానని రాత్రింబవళ్లు గెలుపు కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య, ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, రామిళ్ళ మనోహర్, వనం రామచంద్ర రావు, కండె పోషం, ముత్యాల శ్రీనివాస్, తులసి రామ్ గౌడ్,ఉడత శంకర్, కాటం సత్యం, తోగర్ చంద్రయ్య,గాజుల శ్రీనివాస్,సిద్ధం మురళీకృష్ణ, సిద్ధం రామ్, గాజుల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాదవసంఘం అధ్యక్షుడిగా గడ్డి శ్రీనివాస్ యాదవ్



**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో యాదవ కులస్తులందరూ కలిసి ఏకగ్రీవంగా గడ్డి శ్రీనివాస్ యాదవ్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సంధర్బంగా గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ యాదవ కులస్తులందరూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పడాన్ని సంతోషిస్తూ తన వంతు కర్తవ్యం నెరవేరుస్తూ న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

## పెగడపల్లిలో కురిసిన వర్షం



**ప్రజాపక్షం/పెగడపల్లిః** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలో మంగళవారం గంటపాటు వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. గత కొన్ని సంవత్సరాల నుంచి లేని విధంగా గత కొన్ని రోజులుగా ఎండవేడిమితో ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు వేడిని తట్టుకోలేక ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తరుణంలో ఆదివారం కురిసిన వర్షంతో ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగినట్లయ్యింది. ఈ వర్షంతో రైతుల మొహాల్లో ఆనందం వెల్లివిరిసింది. వర్షాకాం ప్రారంభానికి ముందే రోహిణి కార్తిలో వర్షాలు పడుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దుక్కులు దున్ని పంటలు వేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీకి ఆధిక్యం

**ప్రజా పక్షం / ఇచ్చోడ :** ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుల్లో బీజేపీ పూర్తి ఆధిక్యం కనబర్చింది. బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ 4649, కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ 2681, బీఆర్ ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు 375 బ్యాలెట్ ఓట్లు సాధించారు. బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ 1968ఓట్లు సాధించినట్లు అధికారులు తెలిపారు.

## పెద్దపల్లి కోటలో..

**ప్రజాపక్షం/ జగిత్యాల జిల్లా ప్రతినిధి :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా యు వ నాయకులు గడ్డం వంశీకృష్ణ ఎన్నిక కావడం పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గట్టు గంగారాం, గాదె ప్రభాకర్, బుర్ర రమేష్, కనుకయ్య, చల్ల తిరుపతి, గడ్డం నారాయణ, దమ్మ లక్ష్మణ్ తదితరులు హర్షం ప్రకటించారు. పెద్దపల్లి స్థానం నుండి కాకా వెంకటస్వామి, ఆయన కుమారుడు ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, ఇప్పుడు మనవడు వంశీకృష్ణలు మూడు తరాల వ్యక్తులు ఎంపిలుగా గెలవడం పెద్దపల్లి గడ్డం వంశానికి కంచుకోటగా నిలిచిపోయిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి జగిత్యాలలో మాట్లాడుతూ కాకా వారసుడిగా పోటీ చేసిన మొదటి సారి విజయాన్ని సొంతం చేసుకోడం అభినందనీయం అని వ్యాఖ్యానించారు.

## జూనియర్ కళాశాలలో చేరికపై ప్రచారం



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మంగళవారం గోధూర్ గ్రామంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ప్రచారం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి ఫ్రీ అడ్మిషన్‌తో పాటు ఉచిత విద్యా, ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ, విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఉపకార వేతనం అందిస్తుందని కళాశాల అధ్యాపకులు విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు చేపట్టినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో పూజలు



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ చకిలం మారుతి 58 వ జన్మ దినోత్సవ సందర్భంగా, శ్రీ వాసవి మాత దేవాలయం లో అమ్మవారి కి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో పాల్గొని అమ్మవారికి లిల్లీ పూల దండను అలంకరించి, పాలకోవాను నైవేద్యంగా సమర్పించారు. ఇందులో భాగంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమరవెల్లి భాస్కర్ లక్ష్మి దంపతులు చైర్మన్ మారుతి లతా దంపతుల ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. కొమురవెల్లి భాస్కర్ అయోధ్య నుండి తీసుకువచ్చి నటువంటి స్వామి వారి శేష వస్త్రం మారుతికి బహుకరించి. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించడం జరిగినది. ఈ పూజలో పాల్గొన్న చకిలం మారుతి లత లు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తూ దంపతులను పూజారి పారువెల్ల సంతోష్ శర్మ , స్థానికులు తదితరులు ఆశీర్వదించారు.

## పిడుగుపాటుకు..

**ప్రజాపక్షం/మంథని:** పిడుగుపాటుకు గురై ముర్రజాతికి చెందిన ఓ గేదె మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని మండలం గద్దలపల్లి ధర్మారంలో చోటు చేసుకుంది. మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన కటకం సాయిలుకు చెందిన ముర్ర జాతి గేదెలను తమ కొట్టంలో కట్టేశాడు. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో పిడుగు పడగా కొట్టంలో కట్టేసిన ఒక ముర్రజాతి గేదె పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ముర్రజాతి గేదె విలువ సుమారు రూ.1.50లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపారు. కాగా పాలు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతున్న తనకు పిడుగుపాటుతో ముర్రిజాతి గేదె మృతి చెందడం తీవ్ర నష్టం జరిగిందని, తనకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు సాయిలు కోరుతున్నాడు.

## 6 న సుల్తానాబాద్‌లో ఉచిత గుండె పరీక్ష శిబిరం



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం అడాక్ కమిటీ ఆధ్వర్యంలోసుల్తానాబాద్ శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఉచిత గుండె పరీక్ష శిబిరము మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో ఈ నెల 6న గురువారం నిర్వహించడం జరుగుతుందని.ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇసిజి, టుడీకో, బ్లడ్ అండ్ మూత్ర పరీక్షలు ఈసీజీ ఉచితంగా నిర్వహించబడతాయని , మహిళ డాక్టర్ చే మహిళలకు సంబంధించినటువంటి పరీక్షలు ఉచితంగా చేయబడుతుందని. ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమంలోని పరీక్షలు ఉచితంగా చేయించుకోగలరని కమిటీ చైర్మన్ వలస నీలయ్య , కమిటీ సభ్యులు పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం వారు మంగళవారం తెలిపారు.